క్లుప్తంగా

ఉత్సాహంగా శ్రీహరి బృందం కోలాట ప్రదర్శన



కల్యాణ వేంకటేశ్వరునికి పూజలు చేస్తున్న శ్రీహరి భక్త బృందం

సీతంపేట : ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా శ్రీహరి భక్తి బృందం ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం శ్రీలలితా పీఠంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. సంస్థ సభ్యులు తిరుప్పావై ప్రవచనం, హరినామ సంకీర్తన, అన్నమాచార్య సంకీర్తన, కోలాట ప్రదర్శన నిర్వహించారు. ముందుగా శ్రీభూ నీలా సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామికి పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాదం పంపిణీ చేశారు. ధనుర్మాసం నెల రోజులు రోజుకొక దేవాలయంలో తిరుప్పావై, హరినామ సంకీర్తన, కోలాట ప్రదర్శన నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా 6వ రోజు లలితాపీఠంలో నిర్వహించామన్నారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేస్ భక్త బృందాన్ని అభినందించి సత్కరించారు.

ఆలయాల్లో ధనుర్మాస పూజలు



ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ చేస్తున్న అర్చకుడు

సీతంపేట : ధనుర్మాసం మొదటి శనివారం సందర్భంగా అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి, అలివేలు మంగమ్మ, పద్మావతి దేవి, గోదాదేవి, ఆండాల్ అమ్మవార్లకు అభిషేకం, అర్చన, కుంకుమ పూజ చేసి, విశేష హారతులు సమర్పించారు. ముందుగా ప్రాతఃకాలార్చన, తిరుప్పావై, విశేష భోగం, పాశుర విన్నపం చేశారు. పరిసర ప్రాంత భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని దర్శించి పూజలు చేశారు. సీతంపేటలోని రాధాకృష్ణ ఆలయంలో పూజలు చేశారు.

పెందుర్తి టీటీడీసీలో జాబ్‌మేళా రేపు

మురళీనగర్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23న పెందుర్తి టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లానైపుణ్యాభివృద్ధి అధికారి టి.చాముండేశ్వరరావు తెలిపారు. వరుణ్ మోటార్స్, బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్‌స్టాప్ స్టోర్స్, వరుణ్ బజాజ్ కంపెనీలు మేళా పాల్గొంటున్నాయి. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఏదైనా డిగ్రీ, డిప్లమా, బి.టెక్ పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చు. ఎంపికైన అభ్యర్థులు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలో ఉద్యోగం చేయాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు 90147 66143లో సంప్రదించవచ్చు.

వైశాఖి పార్క్‌లో ధ్యాన దినోత్సవం



మెడిటేషన్ చేస్తున్న స్థానికులు

మురళీనగర్ : అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యాన) దినోత్సవాన్ని మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సహకారంతో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ మెడిటేషన్ చేశారు. కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకులు శంకర్‌నారాయణ, రంగారావు, వరలక్ష్మి, సుబ్బారావుతో పాటు పార్క్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



రైల్వే న్యూ కాలనీలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



49వ వార్డులో వృద్ధులకు అన్నం వడ్డిస్తున్న కేకే రాజు, అల్లు శంకరరావు



పాపా హోమ్‌లో కేక్ కట్ చేసి పిల్లలకు తినిపిస్తున్న వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు

సీతమ్మధార : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు విశాఖ ఉత్తర నియోజకవర్గంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతమ్మధార తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గల నక్కవానిపాలెంలోని దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ మాజీ చైర్మన్ కేకే రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, కె.అనిల్ కుమార్ రాజు, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కె.వి.ఎస్ శశికళ, కో ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, నీలి రవి, కేవీ బాబా, మాజీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

పాపా హోమ్‌లో అల్పాహారం, బుక్స్ పంపిణీ

వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జీవీఎంసీ 14వ వార్డు పరిధి బాలికల పాపా హోమ్‌లో పిల్లలకు నియోజకవర్గ సమన్వయకర్త అల్పాహారం, బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు, కో – ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, సీనియర్ నాయకులు కె.వి.బాబా, కె.సత్యనారాయణ, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, వర్మ, కూర్మారావు, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

సీతంపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు జీవీఎంసీ 44వ వార్డులో శనివారం ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెంలో గల పార్టీ కార్యాలయంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేశారని కొనియాడారు. మహానేత వైఎస్సార్ బాటలో పయనించి తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల మదిలో స్థానం సంపాదించుకున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 42వ వార్డు రైల్వే న్యూ కాలనీ, ప్రైమరీ స్కూల్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. కార్యక్రమంలో రియాజుద్దీన్, బులుసు జగదీష్, సబ్బి నూకరాజు, యడ్ల శ్రీనివాస రెడ్డి, బి.శ్రీనివాస రెడ్డి, రిజ్వాన్‌ఖాన్, షాజహాన్, పి.శ్రీనివాస్, గాలి ప్రసాద్, సోను, కె.వెంకటరమణమూర్తి, వెంకటేష్, సురేష్, లోకేష్, శివ, నవీన్, సీతారామ్, సుల్తాన్, కేకే, చిన్ని, నాని, పద్మరాజు, గణేష్, నాగరాజు, అన్వర్, కనకమహాలక్ష్మి, స్వర్ణ, లక్ష్మి, నాగమణి, కృష్ణవేణి, బేబీ, గౌరి పాల్గొన్నారు.

మద్రిపాలెం : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 49వ వార్డులో వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, కార్పొరేటర్ అల్లు శంకరరావు, తదితర నాయకులతో కలిసి పీఆర్ గార్డెన్స్‌లో ఉన్న వానప్రస్థ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. అక్కడ కేక్ కట్ చేస్తూ ప్రియతమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు, అంబటి శైలేష్, సరస్వతి, కనక, రామారెడ్డి, ఢిల్లీరావు, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కేకే రాజు, చిత్రంలో కటుమూరి సతీష్, వైఎస్సార్ సీపీ నాయకులు



చిన్నారులకు కేక్ తినిపిస్తున్న రెయ్యి వెంకటరమణ, తదితరులు

- జీవీఎంసీ 51వ వార్డు పరిధి మాధవధారలోని కేర్ అండ్ లవ్ మానసిక వికలాంగుల సమక్షంలో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. అనంతరం వారికి భోజనం ఏర్పాటు చేసి కాసేపు వారితో ముచ్చటించారు. కార్యక్రమంలో నాయకులు పేడాడ రమణికుమారి, పైడి శ్రీనివాసరావు, మెట్ట దమయంతి, బి.తిరుమలరావు, పొన్నాడ అప్పారావు, దిడ్డి రమేష్, ధర్మవతి, పైడి ప్రతాప్, రత్నం పాల్గొన్నారు.
- పంజాబ్ హోటల్ దరి జీవీఎంసీ 53వ వార్డు కార్యాలయంలో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను కార్పొరేటర్ బర్కత్ అలీ, వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న బర్కత్ అలీ, గుజ్జు వెంకటరెడ్డి

కార్యక్రమంలో గుజ్జు వెంకటరెడ్డి, సుశీల, రామారావు, సంపత్, భాను, మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

కంచరపాలెం : జీవీఎంసీ 46వ వార్డు తాటిచెట్లపాలెం పరిధి సాలిగ్రామపురం జంక్షన్‌లో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పాల్గొని కేక్ కట్ చేసి పేదలకు బియ్యం, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.అప్పారావు, బి.గోవింద్, ఎస్.కృష్ణ, కె.చిన్న, ఎస్.ఈశ్వరరావు, కె.రామారావు, కె.లావణ్య, దుర్గా భవానీ, బాలాజీ, వరలక్ష్మి, దేవి, విజయలక్ష్మి, అప్పలరెడ్డి, బొట్టా రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్దేశిత స్థలాల్లోనే పార్కింగ్

తాటిచెట్లపాలెం : రైల్వే స్టేషన్‌కు వచ్చే, పోయే వారు నిర్దేశించిన ప్రదేశాల్లోనే తమ వాహనాలను పార్కింగ్ చేయాలని, నో పార్కింగ్ జోన్‌లో వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. శనివారం రైల్వే భద్రతా దళం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అనధికార స్థలాల్లో పార్క్ చేసిన పలు వాహనాలపై కేసులు నమోదు చేశారు. నిషేధిత ప్రదేశాల్లో తరచూ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని, ఇలా చేయొద్దని సూచించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 2086 కేసులు ఆర్పీఎఫ్ సిబ్బంది నమోదు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

నాటిక ప్రదర్శన నేడు

మురళీనగర్ : వాకర్స్ క్లబ్ నిర్వహించే సాంస్కృతిక కళా రూపాల ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం ''నిర్లక్ష్యమా.. నీ ఖరీదెంత'' సాంఘిక నాటిక ప్రదర్శించనున్నట్లు వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లా చంద్రమౌళి, పి.చెల్వారాజు ఒక ప్రకటనలో తెలిపారు. మురళీనగర్ వాకర్స్ పార్కులోని సభా ప్రాంగణంలో సాయంత్రం 6.30 గంటలకు పీటీ మాధవ్ రచించిన చలసాని కృష్ణ ప్రసాద్ దర్శకత్వం, వైఎస్‌కేఎస్ స్వామి నిర్వహణలో నాటిక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. మురళీనగర్, మాధవధార వాసులు పాల్గొని వీక్షించాలని వారు కోరారు.

ఇళ్ల పట్టాలు మంజూరుకు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వరప్రసాద్, తదితరులు

మురళీనగర్ : మురళీనగర్ పరిసరాల్లోని కాలనీల్లో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ఇళ్ల పట్టాలను తక్షణమే మంజూరు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. సత్యానగర్‌లో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ రమేష్‌ను మురళీనగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందించారు. 9/2, 9/6 సర్వే నంబర్‌లోని నివాసితులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. సత్యానగర్, సాయిరామ్‌నగర్‌లోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. సాయిరాంనగర్ రహదారి నిర్మాణానికి సంబంధించిన స్థలం సమస్యను పరిష్కరించాని కోరారు. కార్యక్రమంలో పి.మురళి, బి.అప్పారావు, ఒమ్మి నారాయణరావు, జగదీష్, వై.దాసు, శేఖర్, కూర్మారావు, నాయుడు, బంగారయ్య, కన్నం నాయుడు పాల్గొన్నారు.

పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ అనైతికం

- టెండర్‌కి ఎవరొచ్చినా అడ్డుకుంటాం
- సీఐటీయూ నాయకుడు సీహెచ్ నరసింగరావు



పోర్టు హాస్పిటల్ వద్ద రిలే నిరాహార దీక్షలో సీఐటీయూ నాయకులు

తాటిచెట్లపాలెం : పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ అనైతికమని, టెండర్ కోసం ఎవరొచ్చినా అడ్డుకుంటామని, ఆస్పత్రిలోకి ఎవరినీ అడుగు పెట్టనీయమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు హెచ్చరించారు. పోర్టు ఆస్పత్రి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత 82 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్లాడుతూ ప్రైవేటీకరణ టెండర్ కోసం ఎవరొచ్చినా అడ్డుకుని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేటీకరించడం దారుణమన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం రంగ సంస్థలను అమ్మేస్తున్నారన్నారు. పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామని, పోరాడుతున్న వారికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ పూర్తి స్థాయి అండదండలు అందిస్తుందని తెలిపారు. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షుడు వీఎస్ పద్మనాభరాజు మాట్లాడుతూ పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వు నిధులు, వేల ఎకరాల భూములు ఉన్నప్పటికీ ఆస్పత్రిని ప్రైవేటీకరించాలనుకోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.సత్యనారాయణ, జక్కన సత్యనారాయణ, శంకర్రావు, సీహెచ్ త్రినాథరావు, కేఎస్ కుమార్, రాఘవులు, రాము, నాయుడు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌కు వాకర్స్ క్లబ్ సాయం



టిఫిన్ తయారీ పరికరాలు ప్రిన్సిపాల్ రమామోహినికి అందిస్తున్న వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమౌళి, తదితరులు

మురళీనగర్ : మురళీనగర్ వాకర్స్ క్లబ్ సభ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా హాస్టల్ విద్యార్థులకు అవసరమైన పరికరాలను శనివారం అందించారు. క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మహాత్మా జ్యోతీరావు పూలే బీసీ బాలుర సంక్షేమ పాఠశాల, జూనియర్ కాలేజీ, వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ అభ్యర్థన మేరకు 1150 మంది విద్యార్థులకు టిఫిన్ తయారీకి అవసరమైన రుబ్బు మెషీన్, ఇడ్లీ పాత్రలు అందించారు. ఇందుకు అవసరమైన రూ.21 వేలు వాకర్స్ క్లబ్ సభ్యులు అందించారు. పల్లా చంద్రమౌళి, నిమ్మగడ్డ బుచ్చయ్య రూ.5 వేలు చొప్పున, రాళ్లపల్లి సత్యనాథం రూ.3 వేలు, కేజీ కృష్ణారావు, ఎస్.ప్రకాశరావు రూ.2 వేలు చొప్పున, కె.ద్వారకానాథ్, పి.చెల్వారాజు, చొల్లంగి ప్రసాదరావు, జి.విజయలక్ష్మి రూ.1,000ల చొప్పున విరాళంగా అందించారు. ఈ పరికరాలను పేరెంట్స్ కమిటీ సభ్యుల సమక్షంలో వసతి గృహం ప్రిన్సిపాల్ రమామోహినికి అందించారు. వాకర్స్ క్లబ్ ప్రతినిధులను ప్రిన్సిపాల్ రమామోహిని, పేరెంట్స్ కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి, కార్యదర్శి పి.చెల్వారాజు, సంయుక్త కార్యదర్శి చొల్లంగి ప్రసాదరావు, జాలీ వాకర్ నానుపాత్రుని ప్రకాశరావు, కార్యవర్గ సభ్యులు సబ్బినేని రామ్మోహనరావు, ఎస్.డిల్లేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్ జి.నీలకంఠ నాయుడు, పేరెంట్స్ కమిటీ కార్యదర్శి కుమారి, కమిటీ సభ్యురాలు ఎస్.మాధవి పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికుల సమస్యలు పరిష్కరిస్తాం

తాటిచెట్లపాలెం : విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో గల వీఐపీ లాంజ్‌లో స్టేషన్ డైరెక్టర్ వెంకటపతిరాజు, డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (కోచింగ్) ఆధ్వర్యంలో శనివారం స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ 3వ సమావేశం నిర్వహించారు. రైల్వే ప్రయాణికులకు అందుతున్న సేవలు, వాటి నాణ్యత తెలుసుకుని, మరింత మెరుగుపరిచేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైల్వే ప్రయాణికులు, వారి ప్రతినిధులు, ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యంతో సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని రైల్వే అధికారులు తెలిపారు. సమావేశంలో కమర్షియల్, ఆపరేషన్స్, సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్, హెల్త్, ఎలక్ట్రికల్, రైల్వే భద్రతాదళం, గతిశక్తి విభాగాల ఉన్నతాధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రయాణికులకు సదుపాయాలు, కేటరింగ్ సర్వీస్, ఆహార నాణ్యత, ప్రత్యేక రైళ్ల సదుపాయం వంటి వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు.



సమావేశంలో ప్రతినిధులతో రైల్వే అధికారులు





పోర్టు క్వార్టర్స్ వెనుక ప్రాంతంలో శునకాల గుంపు

ఇనార్బిట్ మాల్ వద్ద గుంపుగా రోడ్డుపై శునకాలు

హడలెత్తిస్తున్న శునకాలు

- పాదచారులు, వాహనదారుల వెంటపడి దాడి
- గుంపులుగా రోడ్లపై స్వైరవిహారం
- రాత్రి వేళల్లో భయపడుతూ స్థానికుల రాకపోకలు



సాలగ్రామపురం పోర్టు వాటర్ ట్యాంక్ వద్ద శునకాలు

తాటిచెట్లపాలెం : శునకాలు హడలెత్తిస్తుండడంతో రోడ్లపై ప్రయాణించాలంటేనే నగరవాసులు భయపడిపోతున్నారు. ముఖ్యంగా ఉద్యోగాలు, పనులు ముగించుకుని రాత్రి వేళల్లో ఇంటికి చేరుకునే వారికి కుక్కలు చుక్కలు చూపిస్తున్నాయి. జీవీఎంసీ 45వ వార్డు నరసింహనగర్, పోర్టు క్వార్టర్స్, ఇనార్బిట్‌మాల్, సింహగిరికాలనీ, సత్యసాయినగర్, గణేష్‌నగర్ ప్రాంతాల్లో పగలూ రాత్రి అన్న తేడా లేకుండా రోడ్లపైనే తిష్టవేసి కూర్చుంటున్నాయి. ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. రాత్రివేళల్లో వాహనదారుల వెంటపడి భయభ్రాంతులకు గురి చేయడంతో వారు ఆందోళనలో వేగంగా వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా పోర్టు క్వార్టర్స్ ప్రాంతంలో అయితే పగలే రోడ్డుపై గుంపులుగా చేరి ప్రజలను వెంబడిస్తున్నాయి. వీటి వల్ల చాలా మంది బైక్‌ల మీద నుంచి పడిపోయిన ఘటనలున్నాయి. కుక్కల నియంత్రణకు ఇటీవల కాలంలో జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టడం లేదని, అందువల్లే గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



పోర్టు హాస్పిటల్‌లో ప్రాంగణంలో శునకాల గుంపు

ఇటీవల కాలు కరిచేసింది

ఇటీవల పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా కైలాసపురం సమీపంలో రోడ్డు మీద వాహనం దిగుతున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన కుక్క నా కాలును కరిచేసింది. దీంతో చాలా ఇబ్బంది పడి, ఇంజక్షన్లు చేయించుకున్నాను. వాటిని చూస్తే భయమేస్తోంది. నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలి.

– రమాదేవి, కైలాసపురం

కుక్క కాటుకు గురవుతున్నాం

రాత్రి వేళల్లో నరసింహనగర్, పోర్టు క్వార్టర్స్, ఇనార్బిట్‌మాల్ ప్రాంతాల్లో కుక్కలు చాలా ఇబ్బందులు పెడుతున్నాయి. వాహనాల మీద వెళ్తున్న సమయంలో హఠాత్తుగా వెంటపడడం, మీదకు రావడం చేస్తున్నాయి. దీంతో వాహనాల మీద నుంచి రోడ్డు మీద పడిపోవడం లేదా, కుక్క కాటుకు గురవుతున్నాం.

– రమేష్‌బాబు, గణేష్‌నగర్

అధికారులు స్పందించాలి

పోర్టు వాటర్ ట్యాంక్‌ల సమీపంలో గుంపులుగా కుక్కలు తిష్ట వేస్తున్నాయి. అవన్నీ ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలియడం లేదు. ఇక్కడే ఉంటున్నాయి. వాటర్ ట్యాంకుల్లో పడతాయేమోనని, ఏమైనా ప్రమాదాలు జరుగుతాయేమోనని భయపడుతున్నాం. జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టాలి.

– ఎ.అప్పారావు, సాలగ్రామపురం

సీఐ విజయకుమార్ బదిలీ

సీతమ్మధార : ఫోర్తుటౌన్ సీఐ ఎస్.విజయకుమార్‌ను రేంజ్‌కు బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో విజయనగరం జిల్లా సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న అత్మకూరి సత్యనారాయణను ఫోర్తుటౌన్ సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

సీతమ్మధార : జీవీఎంసీ 14వ వార్డులోని నార్త్ ఎక్స్‌టెన్షన్‌లో శ్రీమహా గణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు రాజాస్వామి ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. ముందుగా పంచామృతాభిషేకం, భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి 31 వరకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్వామి వారు భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శివ, అర్చకులు వంశీ పాల్గొన్నారు.